అణచివేత విధానాలు చివరకు వాళ్ల ఓటమికే దారి తీయక తప్పదని దండకారణ్య విప్లవోద్యమం, మహిళా వుద్యమకారిణులు సాగిస్తున్న ప్రతిఘటన నిరూపిస్తున్నాయి.

మహిళలపై అమానుష దాడులకు, అత్యాచారాలకు పాల్పడడం ద్వారా వుద్యమాలను రూపుమాపగలమని విర్రవీగే దేశ పాలకుల మొహంపై చెళ్లున చరిచిన చెంపదెబ్బ 'రణిత'. కుమ్లి, చైతె లాంటి నిరాయుధ, నిస్సహాయ మహిళా కార్యకర్తలను హతమార్చడం ద్వారా వుద్యమ మహిళలను భయాందోళనలకు గురి చేయగలమని భ్రమపడ్డ వాళ్లకు ఇపుడు 'రణిత' ఒక భయం. కుమ్లి, చైతెల త్యాగం దోపిడీ పాలకవర్గాలపై, వాళ్ల కిరాయి సాయుధ బలగాలపై కసినీ, క్రోధాన్నీ పెంచితే రణిత చేసిన వీరోచిత పోరాటం దండకారణ్య మహిళలందరికీ, దేశంలో పోరాడే మహిళలందరికీ ప్రేరణగా నిలుస్తుంది.

✶





# దండకారణ్య మహిళా ఉద్యమకారులపై పాశవిక దాడులు – వీరోచిత ప్రతిఘటన

– అమన్

మావోయిస్టు ఉద్యమాన్ని దేశ ఆంతరంగిక భద్రతకు అతి పెద్ద ప్రమాదంగా అభివర్ణిస్తున్న దేశ పాలకులు ప్రత్యేకించి 2009 నుండి ఒక క్రూరమైన అణచివేత యుద్ధాన్ని కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని ఆపరేషన్ గ్రీన్‌హంట్ అని ప్రకటించినప్పటికీ, కాదని బుకాయించినప్పటికీ ఇది నిజానికి ప్రజలపై యుద్ధమని, దీని అసలు లక్ష్యం దేశ వనరులన్నిటినీ సామ్రాజ్యవాదులకు, బడా పెట్టుబడిదార్లకు దోచి పెట్టడానికి ఏ అడ్డంకీ లేకుండా చేయడమని ఇప్పటికే పలువురు ప్రజాస్వామికవాదులు, దేశభక్తులైన రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు, మేధావులు ఆధారాలతో చాటి చెప్పారు. ఈ అణచివేత యుద్ధానికి లేదా ఆపరేషన్ గ్రీన్‌హంట్‌కు ఒక ముఖ్య కేంద్రంగా వున్న దండకారణ్యంలో ఆ పేరుకు తగినట్టుగానే పచ్చని పంట పొలాలపై, అడవులపై, ఆదివాసీ గూడాలపై, అడవి బిడ్డలపై విచ్చలవిడి దాడులు, హింస కొనసాగుతున్నాయి. ఇప్పుడు 'శిక్షణ' పేరుతో బ్రిగేడ్ స్థాయిలో భారత సైన్యం కూడా దండకారణ్యంలోని అబూజ్‌మాడ్ ప్రాంతంలో తిష్ట వేయడంతో ఇది మునుముందు ఊహింపశక్యం గాని స్థాయికి చేరే ప్రమాదం వున్నది.

నాటి సల్వాజుడుంలో గానీ, నేటి ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో గానీ ప్రత్యేకించి మహిళలు గతంలో ఎన్నడూ లేని స్థాయిలో రకరకాల హింసాదౌర్జన్యాలకు, అవమానాలకు గురవుతున్నారన్న వాస్తవాలు ఇప్పటికే పలు రిపోర్టుల ద్వారా బైటికి వచ్చాయి. ఈ మధ్య కాలంలో రమణ్ సింగ్ ప్రభుత్వం రహస్య హంతక ముఠాల ద్వారా, ప్రత్యేకించి వుద్యమంలో చురుగ్గా పని చేస్తున్న మహిళా కార్యకర్తలను పట్టుకొని పాశవికంగా సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేయించే పచ్చి ఫాసిస్టు చర్యలకు పాల్పడుతున్నది. లాటిన్ అమెరికా నియంతలు కిరాయి హంతకుల్ని, ప్రైవేట్ హంతక గ్యాంగుల్ని పురికొల్పి చట్టవ్యతిరేక హత్యలకు పాల్పడినట్టుగానే, ప్రపంచంలోనే తమది అతి పెద్ద ప్రజాస్వామ్యమని చెప్పుకునే మన దేశ పాలకులు కూడా న్యాయమైన ప్రజా వుద్యమాలను అణచడానికి ఇలాంటి చట్టవ్యతిరేక, నీతిబాహ్యమైన చర్యలకే పాల్పడుతున్నారు. ఇందులో భాగమే దండకారణ్యంలో ఇటీవల జరిగిన ఈ తరహా దాడులు, హత్యలు. 'ఎన్‌కౌంటర్'లలో చంపినపుడు కనీసం మరణాలు నమోదయినా అవుతాయి కానీ

ఇలాంటి హత్యలు మాత్రం ఎక్కడా నమోదు కూడా కావడం లేదు. ఈ హత్యలను ఖండిస్తూ మావోయిస్టు పార్టీ, ప్రజా సంఘాలు చేసే పత్రికా ప్రకటనలకు ఛత్తీస్‌గఢ్ మీడియా ఏ మాత్రం చోటివ్వకపోవడం కూడా ఈ గ్రీన్‌హంట్ దాడిలోని మరో ముఖ్యమైన పార్శ్వం.

నిజానికి ఈ రకం దాడులలో ప్రాణాలు కోల్పోయిన వుద్యమ మహిళలు ఏ నేపథ్యం గలవారు? వుద్యమంలో వాళ్లు నిర్వహిస్తున్న పాత్ర ఏమిటి? అని పరిశీలిస్తే వీళ్లు బాగా వెనుకబడిన ఆదివాసీ సమాజంలో పుట్టి పెరిగి, మార్క్సిజం అనే శాస్త్రీయ సిద్ధాంతంతో సాయుధమై ఈ కుళ్లు వ్యవస్థను సమూలంగా మార్చాలని నడుం బిగించిన వాళ్లు. దేశ పాలకులు 'అభివృద్ధి'గా చెబుతూ పాల్పడుతున్న భారీ వినాశనానికి జవాబుగా స్వావలంబన, సహకారం అనే విలువల ఆధారంగా పాదుకుంటున్న ప్రజల ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాకు ప్రాతినిధ్యం వహిస్తున్న వాళ్లు. ఇలాంటి మహిళలను టార్గెట్ చేసి అమానుషంగా హత్య చేయడం అనేది కేవలం వ్యక్తులుగా వాళ్లను నిర్మూలించడానికి కాదని, వాళ్లు ప్రాతినిధ్యం వహిస్తున్న, వాళ్ల శ్రమతో, చొరవతో, మేధస్సుతో నిర్మాణమవుతున్న ప్రత్యామ్నాయ ప్రజా అధికారాన్ని లేకుండా చేయడానికే అని అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు. అలాగే ఈ రకం ఫాసిస్టు దాడులను ఇక్కడి ప్రజలు, ముఖ్యంగా మహిళా ఉద్యమకారిణులు ఎలా ఎదుర్కొంటున్నారనే విషయాన్ని గమనించినపుడు పాలకుల అన్ని రకాల నీచమైన ఎత్తుగడలు అంతిమంగా ఎలా ఓటమి పాలు కాక తప్పవో అర్థమవుతుంది.

ఇలాంటి కుట్రపూరిత క్రూర హత్యాకాండలలో దండకారణ్యంలో ఇప్పటి వరకు ఇద్దరు మహిళా వుద్యమకారిణులు ప్రాణాలు కోల్పోగా మరి కొందరు తృటిలో ప్రాణాపాయాన్ని తప్పించుకున్నారు. మరి కొందరు మహిళలు ఒంటరిగానే తెగించి ప్రతిఘటించి కిరాయి హంతక ముఠాలకు వెన్ను జ్వరం పుట్టించారు. ఈ సంఘటనల పూర్వపరాలు ఇలా వున్నాయి.

కుమ్లి అనే ఆదివాసీ యువతి 2010 ఫిబ్రవరి 12న కిరాయి హంతకుల దాడిలో ప్రాణాలు కోల్పోయింది. పాలకులు 'అబూజ్‌మాడ్'గా పేర్కొనే మాడ్ ప్రాంతానికి చెందిన ఈ పాతికేళ్ల యువతి పుట్టింది పైవేరు గ్రామంలో. సాధారణంగా ఆదివాసులంతా, ప్రత్యేకించి మహిళలంతా ఎదుర్కొనే రక్తహీనత లాంటి అనారోగ్య సమస్యలతో బక్కపలుచగా, బలహీనంగా కనిపించే ఈ కామ్రేడ్ దుమ్‌నార్ అనే గ్రామంలో విప్లవ జనతన సర్కార్ నిర్వహించే నమూనా వ్యవసాయ క్షేత్రంలో పని చేసే కార్యకర్త. 2010 జనవరిలో ప్రముఖ మానవహక్కుల కార్యకర్త, రచయిత గౌతం నవలఖా తన దండకారణ్య పర్యటనలో భాగంగా ఈ నమూనా వ్యవసాయ క్షేత్రాన్ని కూడా చూసి వెళ్లాడు. ఆ తర్వాత ఆయన రాసిన 'డేస్ అండ్ నైట్స్ ఇన్ ద హార్ట్‌ల్యాండ్ ఆఫ్ రెబెలియన్' అనే వ్యాసంలో ఈ వ్యవసాయ క్షేత్రం సాధించిన ఫలితాలను ప్రపంచానికి చాటాడు. ఆ ఫలితాల వెనుక ఈ బక్కపలుచని యువతి చిందించిన చెమటనెత్తురులున్నాయి.



ప్రకటించి తమ పరువును నిలుపుకోవాలని ప్రయత్నించినప్పటికీ మూడు డజన్లకు మించని మాకడ్‌చువ్వ గ్రామస్తులందరూ రణిత సాహసానికీ, త్యాగానికీ సజీవ సాక్ష్యంగా నిలిచారు. తెల్లవారే సరికి ఆమె వీరత్వం కథలు కథలుగా పల్లెపల్లెకూ వ్యాపించింది. ఇప్పుడామె పోరాటం ఒక లెజెండ్. ఎందరో యువతులకు ఆమె ఇపుడొక రోల్‌మోడల్. 'రణిత లెక్క కొట్లాడాలె' అనేది నేడు ప్రతి ఒక్కరి నోటి మాట. ప్రతి కామ్రేడ్ దృఢ ప్రతిజ్ఞ. మావోయిస్టు గెరిల్లా దళాల్లో కొత్తగా చేరుతున్న మహిళలు లేదా వివిధ కారణాలతో పేర్లు మార్చుకుంటున్న మహిళా కార్యకర్తలు ఇప్పుడు 'రణిత' పేరు పెట్టుకోవడానికి ఆరాటపడుతున్నారు.

ఒక పేద ఆదివాసీ కుటుంబంలో చాలా సాదాసీదాగా పుట్టి పెరిగిన రణిత మొదట క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంగటన్‌లో చురుకైన కార్యకర్తగా పని చేసింది. తన పెదనాన్న కొడుకు ఒకరు ముందే వుద్యమంలో చేరి బాధ్యతల్లో వుండడం కూడా ఆమె పూర్తికాలం కార్యకర్తగా రావడానికి ఒక ప్రేరణ. సంఘంలో వున్నపుడే కోల్‌కతాలో ప్రజా సంఘాలు నిర్వహించిన సభలకు హాజరయిందామె. హైద్రాబాద్‌లో జరిగిన మహిళా సెమినార్‌కు కూడా కేఏఎంఎస్ తరఫున ప్రతినిధిగా హాజరు కావల్సి వుండె కానీ ఏదో కారణంతో ఆగిపోయింది. 1999లో దళంలో చేరి సభ్యురాలిగా పని చేసిన రణిత ఆ తర్వాత విప్లవ జనతన సర్కార్ కార్యకలాపాల్లో భాగమై చాద్‌గాం ఏరియా విప్లవ జనతన సర్కార్ అధ్యక్షురాలిగా ఎన్నికైంది. ఆ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు తలలో నాలుకగా మెలిగింది. దళంలో సాయుధ గెరిల్లాగా పని చేస్తూనే ప్రజల సమస్యలు, బాధలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేసిన ప్రజా నాయకురాలామె. జబ్బు పడ్డ ప్రజలెందరికో విప్లవ జనతన సర్కార్ తరఫున వైద్య సహాయం అందించిన ఆప్తురాలామె. ఆమె మరణ వార్త విన్న ఆ ప్రాంత ప్రజలంతా శోకంతో కన్నీరుమున్నీరయ్యారంటే ఆమెకు వారి హృదయాల్లో వున్న స్థానమేమిటో తెలుస్తుంది. పెద్ద చదువులు గానీ, పేరు ప్రఖ్యాతులు గానీ, మరే ప్రత్యేకతలు గానీ లేని, కోరుకోని ఒక సాధారణ గెరిల్లా మహిళ తన దృఢ సంకల్పంతో, అద్భుత సాహసంతో, అసామాన్య త్యాగంతో చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోయింది. 'మహిళలు పనిలో, యుద్ధంలో పురుషులతో పోటీ పడలేరు' అని ఇంకా మెదడులో ఏదో మూలలో అణువంతయినా అనుమానం మిగుల్చుకున్న వాళ్ల కళ్లు తప్పక తెరిపిస్తుంది ఆమె పోరాటం.

చరిత్రలో ఎక్కడైనా, ఏ న్యాయమైన వుద్యమాన్నయినా అణచివేసేందుకు పాలకులు అనుసరించిన దమన నీతిలో మహిళలపై హింస, అత్యాచారాలు, హత్యలు ఒక ముఖ్యమైన భాగం. విప్లవ మహిళా వుద్యమం ఒక బలమైన స్రవంతిగా నడుస్తున్న దండకారణ్యంలో పాలకవర్గాలు ఇలాంటి హేయమైన కుకృత్యాలకు పాల్పడడం వాళ్ల వర్గ నీతిలో భాగమే. ఈ అడవులలో తమ కార్పొరేట్ దోపిడీకి అడ్డేదీ లేకుండా చేసుకునే కుట్రతో వాళ్లు పాల్పడుతున్న

సమున్నతంగా నిలబెట్టింది. చాలా సేపటి నుండి ఆమె నుండి ఎలాంటి ప్రతిఘటనా రాకపోవడంతో చనిపోయి వుంటుందనే అంచనాకు వచ్చిన కమెండోల టీం ఒకటి బులెట్ ప్రూఫ్ జాకెట్లతో విచ్చలవిడిగా ఆటో ఫైరింగ్ చేస్తూ జొన్న చేనులోకి చొరబడే 'ధైర్యం' చేశారు. కానీ రణిత ఏ మాత్రం ఆందోళన చెందకుండా వాళ్లను దగ్గరి దాకా రానిచ్చి గురి చూసి మొదటి దెబ్బకు మొదటి వాడిని కుప్పగూల్చింది. వెంట వెంట మరి కొన్ని తూటాలు కాల్చడంతో మరో ఇద్దరు గాయాల పాలయ్యారు. ఈ దెబ్బతో ఇక కమెండోల ధైర్యం చచ్చుబారి పోయింది.

అప్పటికి అందిన అదనపు బలగాలతో దాదాపు సంఘటనా స్థలంలో బలగాల సంఖ్య ఐదారు వందలకు చేరింది. చుట్టూ మోహరించిన బలగాలన్నీ కలిపితే దాదాపు ఒక బెటాలియన్ సంఖ్యతో వున్న కమెండో, పోలీసు బలగాలు ఒకే ఒక్క ఒంటరి ఆదివాసీ యువతిని, ఒంటూపిరి ప్రాణాన్ని ఎదుర్కోవడానికి నానా అగచాట్లు పడాల్సిన స్థితి. 'ఎన్‌కౌంటర్' అంటేనే ఎవరైనా ఒక పెద్ద నక్సలైటు నేత లేదా కొందరు నక్సలైట్లు చనిపోవడం, పోలీసులకు ఏమీ కాకపోవడం అనే అర్థం స్థిరపడిపోయిన సందర్భంలో నిజమైన ఎన్‌కౌంటర్లు ఎలా వుండగలవో అందరికీ తెలిసేలా చెప్పిన సంఘటన ఇది.

ఇక చివరన జొన్న చేనునంతా కోసేస్తే తప్ప ఆమె వునికిని కనిపెట్టలేమని కమెండోలు గ్రహించారు. పైగా చీకటి పడబోతున్నది. రాత్రయితే ఆమె ఎలాగైనా తప్పించుకోవచ్చు. ఇంతా చేసి తమకు ఇంత నష్టం కలిగించిన ఒక్క నక్సలైటును కూడా అంతం చేయలేకపోతే ఆ పరాభవం తమ గ్రీన్‌హంట్‌కు ఎంత పెద్ద ఎదురు దెబ్బవుతుందో తెలుసు వాళ్లకు. పైగా ఈ ఓటమికి గురవుతున్నది చిదంబరం గ్రీన్‌హంట్ కోసమే ప్రత్యేకంగా గ్రేహౌండ్స్ తరహాలో రూపొందించిన కోబ్రా బలగమాయె. అయితే జొన్న చేన్లోకి అడుగుబెట్టే ధైర్యమే లేని వాళ్లకు దాన్ని కోయడానికి దమ్మెక్కడిది? దాంతో అక్కడ బలవంతంగా కుప్పేసి వుంచిన ప్రజల్ని కొట్టి, కాల్చి చంపుతామని బెదిరించి జొన్న చేను కోయించడానికి లోపలికి పంపారు. ఈ లోగా కొందరు కమెండోలు పక్కనున్న ఒక చెట్టు పైకెక్కారు. జొన్న చేనును దాదాపు పూర్తిగా కోసేసే సమయానికి వాళ్లు పై నుండి రణిత వునికిని గుర్తించగలిగారు. వెంటనే వాళ్లు చెట్టు పై నుండే గుళ్ల వర్షం కురిపించడంతో రణిత అక్కడికక్కడే కొనవూపిరి విడిచింది.

ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల దాకా, దాదాపు పది గంటల పాటు ఈ ఒంటరి మహిళ చేసిన ప్రతిఘటనా పోరాటం ఫలితంగా ముగ్గురు కమెండోలు (వీళ్లలో ఇద్దరు కోబ్రాలు) చనిపోగా, మరో నలుగురు కమెండోలు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు మరిన్ని తూటాలు కురిపిస్తూ ఆమె మృతదేహాన్ని సమీపించగా ఆమె దగ్గర ఇంకా 19 తూటాలు మిగిలే వున్నాయి. అంటే ఆమె ఖర్చు చేసింది కేవలం 15 తూటాలు మాత్రమే. పోలీసు బలగాలు పదుల సంఖ్యలో వున్న నక్సలైట్లతో జరిగిన కాల్పుల్లో ఈ నష్టాలు జరిగినట్టు



నిజానికి ఈ యువతి విప్లవోద్యమంలో భాగస్వామి కావడమే ఒక ఆశ్చర్యం. ఎందుకంటే ఈమె బహుశా 2006లో టైఫాయిడ్ బారిన పడి చాలా తీవ్రంగా జబ్బు పడింది. కుటుంబసభ్యులు తమకు తెలిసిన వైద్యాలు చేసి ఇక బతకదనే నిశ్చయానికి వచ్చి ఆమెను ఇంటి పక్కన పెంటకుప్ప పైన మంచంలో పడవేశారు. అలా వేస్తే బతకవచ్చునేది ఆదివాసులలో ఒక మూఢ నమ్మకం. ఆ సమయంలో ఆ గ్రామానికి వెళ్లిన గెరిల్లా దళం ఆమెను తీసుకొచ్చి వైద్యం చేసి మందులిచ్చి కాపాడింది. మావోయిస్టు కార్యకర్తలు తనకు పునర్జన్మనిచ్చారని ఆమె ఇతరులకు చెప్పుకునేది. వుద్యమం చేతిలో తిరిగి వూపిర్లు పోసుకున్న కుమ్లి తన జీవితాన్ని విప్లవానికే అంకితం చేద్దామని నిశ్చయించుకొని 2007లో వుద్యమంలో చేరింది. తన శక్తి సమర్థతల్ని, అభిరుచిని దృష్టిలో పెట్టుకొని స్థానిక పార్టీ ఆమెను నమూనా వ్యవసాయ క్షేత్రంలో కార్యకర్తగా నియమించింది.

ఒకనాడు కేవలం సాయుధ గెరిల్లా దళాల రూపంలోనే ప్రధానంగా కొనసాగిన విప్లవ కృషి ఈనాడు అనేక జీవన రంగాలకు విస్తరించడంతో చాలా మంది వుద్యమ కార్యకర్తలు నిరాయుధంగానే, ప్రజల మద్దతుతో, ప్రజా మిలిషియాతో కలిసి బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. అసలు మావోయిస్టు వుద్యమంలో భాగంగా వివిధ స్థాయిల్లో, వివిధ రంగాల్లో భాగస్వాములైన కార్యకర్తలలో నిరాయుధంగా పని చేసే వాళ్ల సంఖ్యే ఎక్కువనేది బహుశా చాలా మంది ఊహకు అందని వాస్తవం. కుమ్లి కూడా అలా నిరాయుధంగానే, మామూలు వేషధారణతో, ప్రజలలో ఒకదానిగా వుంటూనే తన వంతు బాధ్యతల్ని పట్టుదలగా నిర్వహించేది. కొద్ది కాలంలోనే ఆమె ప్రజలకు తలలో నాలుకైంది. ఎక్కడున్నా తోటి మహిళలకు సహాయపడడం, ఏ ఇంటిలో వున్నా పిల్లల్ని ఆడించడం, జబ్బు పడ్డ వాళ్లకు తన దగ్గరున్న మందులివ్వడం లేదా ఏరియా విప్లవ జనతన సర్కారు వైద్య బృందం వద్దకు తరలించడం వంటి పనులెన్నో చేసేది. వ్యవసాయ పద్ధతుల్లో మెళకువల్ని త్వరలోనే నేర్చుకొని ప్రజల వ్యవసాయ విధానంలో మార్పు తేవడానికి ఎంతో కృషి చేసేది. ఆలుగడ్డలు వంటి ప్రజలకు పరిచయం లేని కొత్త కొత్త పంటల్ని పండించి ప్రజలకు వాటి సాగు పద్ధతుల్ని అర్థం చేయించిన ఆర్గనైజర్ కూడా ఆమె.



నెత్తుటి ముద్దయిన కుమ్లికి ఎర్ర జెండాల వీడ్కోలు

ఈ కామ్రేడ్‌ను అంతం చేయడానికి ఒక పథకం ప్రకారం బైలుదేరిన ఐదుగురు సభ్యుల రహస్య హంతక ముఠా పక్క గ్రామమైన ఆల్‌వేడకు చెందిన సుక్‌రాం అనే ఏజెంటు సహాయంతో కుమ్లిని పట్టుకుంది. సుక్‌రాం అనే వాడు సంఘంలో వుంటూనే డబ్బులకు ఆశపడి పోలీసులతో రహస్యంగా ఒప్పందం చేసుకొన్న తొత్తు. సుక్‌రాంతో పాటు సాదా బట్టల్లో గ్రామస్తుల వేషంలో వచ్చిన హంతకుల్ని గుర్తించని కుమ్లి, వాళ్లు పిలిస్తే తనే స్వయంగా దగ్గరికి పోయింది. దగ్గరికి రాగానే పట్టేసిన హంతకులు ఆమెను పక్కనే అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడి దారుణంగా హత్య చేశారు. ప్రజలకు భీతావహం గొల్పేలా నాలుకను తెగ్గోసి తమ అధికారులకు సాక్ష్యంగా చూపించడానికి తీసుకెళ్లారు. మెడను తెగ్గోసి మొండాన్ని వేరు చేసి పోయారు. ఝార్ఖండ్‌లో ఫ్రాన్సిస్ ఇందువార్ అనే ఒక క్రూరమైన పోలీసు అధికారి తలను గెరిల్లాలు నరికిన సందర్భంలో 'మావోయిస్టు హింస' గురించి భారీ ఎత్తున గగ్గోలు పెట్టిన మీడియా, కుమ్లి వంటి నిరుపేద ఆదివాసీ మహిళల్ని రాజ్యం క్రూరాతిక్రూరంగా హత్య చేస్తే ఏ మాత్రం పట్టించుకోకపోవడం ద్వారా దాని కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక ముఖాన్ని మరోసారి ప్రదర్శించుకుంది.

వివస్త్రగా, రక్తం మడుగులో భయం గొల్పే విధంగా పడి వున్న కుమ్లి శవం జాడ వెదకడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఒక రోజుకు పైగా సమయం పట్టింది. దుమ్‌నార్, ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కుమ్లి దారుణ హత్యకు ఎంతో కలత చెందారు. కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆ తర్వాత ఆమెకు సగౌరవంగా, విప్లవ సాంప్రదాయాలతో అంత్యక్రియలు జరిపారు.

ఈ సంఘటన జరిగిన ఆరు నెలలకే ఆగస్టు 17న ఇదే హంతక ముఠా పొదంగోటి అనే గ్రామ సమీపంలో మరో దారుణ హత్యకు పాల్పడింది. సరిగ్గా రెండు రోజుల ముందు, 63వ భారత 'స్వాతంత్ర్య' దిన వేడుకలలో భాగంగా ఎర్రకోట మీద నుండి ప్రధాని మన్మోహన్ సింగ్ "హింసా మార్గాన్ని వదిలిపెట్టి ప్రభుత్వంతో చర్చలు చేయడానికి ముందుకు రావాలని, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి మాతో చేయి కలపాలని నక్సలైట్లకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను" అని వల్లించిన మాటలు పచ్చి బూటకమని రుజువు చేస్తూ చైతె అనే మరో కామ్రేడ్ (ప్రెస్ యూనిట్ సభ్యురాలు) గ్రీన్‌హంట్‌లో భాగంగా రహస్య హంతక ముఠా దాడికి బలైంది.


విప్లవ చైతన్య వాహిక చైతె

దండకారణ్య విప్లవోద్యమంలో కీలకపాత్ర పోషించే అనుబంధ విభాగాల్లో ప్రెస్ యూనిట్



గాభరాకు లోను గాకుండా గురి చూసి ఒక కమెండోను నేల గూల్చింది. తూటా ఎటు నుండి వచ్చిందో, ఎవరు కాల్చినదో ఏమీ తెలియని స్థితిలో వాళ్లుండగానే మరోసారి గురి తప్పకుండా ట్రిగ్గర్ లాగింది. మరొక కమెండో కూడా కుప్పగూలాడు. శత్రువు ఇచ్చే ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలొద్దని గట్టిగా నిశ్చయించుకున్న రణిత తూటా వెనుక తూటా కాల్చింది. మరో ఇద్దరు కమెండోలు గాయపడ్డారు. అప్పటికి గానీ కాల్పులు వస్తున్నది తమ పక్కనే వున్న జొన్న చేన్లో నుండి అనే విషయం వాళ్లకు అర్థం కాలేదు. ఇక వాళ్లు ఎల్ఎంజీ, ఏకే-47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, మోర్టార్ తదితర అత్యాధునిక ఆయుధాలన్నీ ప్రయోగించి వేల కొద్ది తూటాల జడివాన కురిపించారు. రణిత జొన్న చేను మధ్యలో వున్న ఒక చిన్న గొయ్యి వంటి పల్లపు ప్రదేశాన్ని ఆసరా చేసుకొని తన్ను తాను రక్షించుకుంది.

సాయుధ బలగాలు ఊరంతటినీ దిగ్బంధించడంతో గ్రామస్తులంతా ఎటూ పోలేక ఇండ్లల్లోనే వుండిపోయారు. ఒకే ఒక్క గెరిల్లా సాగిస్తున్న ప్రతిఘటనలో తమకు జరుగుతున్న భారీ నష్టాలతో వెర్రెక్కిన కమెండోలు ప్రజల్ని బైట కుప్పేసి కర్రలతో బాది తమ 'ప్రతాపం' చూపించారు. రణితకు ప్రజల రోదనలు, అరుపులు, కమెండోల తిట్లు స్పష్టంగా వినిపిస్తూనే వున్నాయి.

అప్పటికి మధ్యాహ్నం దాదాపు మూడు గంటలైంది. ఈలోగా పోలీసుల వాకీటాకీలన్నీ అదనపు సహాయం కోసం మొత్తుకుంటూనే వున్నాయి. ఇక్కడ ఒక పెద్ద నక్సలైట్ల దళంతో పోరాటం జరుగుతున్నట్టు సందేశాలు గడ్చిరోలి జిల్లా కేంద్రం నుండి నాగపూర్, ముంబాయిల దాకా ప్రసారం అయ్యాయి. గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్ అంటూ టీవీలలో స్క్రోలింగ్ మొదలైంది. హెలికాప్టర్లొచ్చాయి. గాయపడ్డ వాళ్లనూ, చనిపోయిన వాళ్లను మోసుకొని పోయాయి. అదనపు తూటాలతో అదనపు బలగాలు దాదాపు ఒక డజను మైన్‌ప్రూఫ్ వాహనాల్లో చేరుకున్నాయి. తాను ఈ చుట్టివేత నుండి బైటపడడం అసాధ్యమనే అంచనాకు రణిత బహుశా వచ్చే వుంటుంది. కొన వూపిరి వున్నంత వరకు ప్రతిఘటనను కొనసాగిస్తూనే వుండాలని గట్టిగా నిశ్చయించుకుని వుంటుంది.

మంద బలం, ఆయుధాల బలంతోనే విజయాలు సాధిస్తామని విర్రవీగే కమెండోలు గుళ్ల వర్షంతో పాటు దాదాపు పాతిక గ్రెనేడ్లు ఆ జొన్న చేన్లోకి విసిరారు. జొన్నచేనంతా గాయపడి చెల్లా చెదురుగా ఒరిగిపోసాగింది. రణిత మాత్రం వుక్కిరిబిక్కిరి చేసే పొగ, చెవులు పేలి పోయే శబ్దాలు, కేకలు, తిట్లు, మధ్యమధ్యన 'లొంగిపో' అంటూ అరిచే అరుపుల మధ్య, కళ్లన్నీ మండిపోతున్నా, తాగేందుకు చుక్క నీళ్లయినా లేని దుర్భర పరిస్థితిలో సైతం ఏ మాత్రం గుండె జారకుండా ఆ జొన్న చేనునే ఆధారం చేసుకొని, ఆ వంపు నేలను కరుచుకొని వుండిపోయింది. గతంలో జరిగిన పద్కల్ ఎన్‌కౌంటర్ గురించి, సింగరేణి అమరుడు సమ్మిరెడ్డి సాగించిన ఒంటరి పోరాటం గురించి ఆమెకు తెలుసో తెలియదో గానీ ఆ వీరోచిత వారసత్వాన్ని ఆమె

పురోగమనానికి నిరంతరం ప్రేరణనిస్తూ వుంటుంది. రణిత అసలు పేరు రాంకో హిచ్చామి. వీర మరణం పొందే నాటికి ఆమె వయస్సు 35 ఏళ్లు వుండొచ్చు. గడ్చిరోలి జిల్లా ఏటపల్లి తాలూకాలోని పొటావి జెవెల్లి అనే గ్రామంలో పుట్టింది. ఈ గ్రామం గడ్చిరోలి విప్లవోద్యమానికి పట్టుగొమ్మగా నిలిచిన వాటిలో ఒకటి. కురచగా, బక్కపలుచగా, అమాయకంగా కనిపించే రణిత తన అసమాన పోరాటంతో, అద్భుతమైన త్యాగంతో దండకారణ్య ప్రజాయుద్ధ చరిత్రలోనే ఈరోజు ఒక కొత్త అధ్యాయాన్ని రచించింది.

దైనందిన విప్లవ కార్యకలాపాల్లో భాగంగా ప్రజల్ని కలవడానికి ఒక దళంతో పాటు చాద్‌గాం ఏరియాలోని మాకడ్‌చువ్వ అనే గ్రామానికి రణిత వెళ్లింది. మిగతా సభ్యులంతా గ్రామానికి కొంత దూరంలో అడవిలో మకాం వేయగా రణిత తనతో పాటు ఇద్దరు గెరిల్లా సభ్యుల్ని తీసుకొని వూళ్లోకి వెళ్లింది. ఐదిండ్లయినా లేని ఆ చిన్న పల్లెకు ఆ రోజు దళం వస్తుందన్న ముందస్తు సమాచారంపై సాయుధ బలగాలు పొద్దు పొడవక ముందే నాలుగు వైపుల నుండీ వూరిని దాదాపు చుట్టేశారు. కోబ్రా కమెండోలు, సీ-60 క్రాక్ కమెండోలు మొత్తం దాదాపు 200 మంది పకడ్బందీగానే ఆ వూరిపై దాడికి పూనుకున్నారు. రణిత తన తోటి సభ్యులతో వూళ్లోకి ప్రవేశించగానే ప్రజలు ఈ విషయం చెప్పారు. దానితో ఆమె వెనుదిరగడానికి ప్రయత్నిస్తుండగానే కమెండోల దళం ఒకటి ఎదురవనే అయ్యింది. ఇరు పక్షాల మధ్య కాల్పులు మొదలయ్యాయి. ప్రతిఘటిస్తూనే మిగతా ఇద్దరు సభ్యులు ఒక దిక్కుకు వురికి అడవిలోకి తప్పుకోగలిగారు కానీ రణిత మాత్రం మరో వైపు పరుగెత్తడంతో వూరి మధ్యలోనే చిక్కుబడి పోయింది. దీన్ని కమెండోలు గమనించారు. కాల్పుల శబ్దం విని చుట్టూ పొంచి వున్న బలగాలన్నీ వూళ్లోకి ప్రవేశించాయి. బైటపడేందుకు వేరే దారి ఏదీ లేకపోవడంతో రణిత పక్కనే ఇండ్ల మధ్యలోనే వున్న చిన్న జొన్న పెరడులోకి చొరబడి దాక్కుంది.

పారిపోయిన ఇద్దరు గెరిల్లాలను కొంత దూరం వెంబడించిన కమెండోలు తిరిగి వూళ్లోకి వచ్చారు. మరో గెరిల్లా ఎటువైపు పారిపోయి వుంటుందోనని తర్జనభర్జన పడసాగారు. అలా పోలీసు బలగాలు గుంపులు గుంపులుగా తనకు దగ్గరగా తచ్చాడుతుండడాన్ని రణిత గమనించింది. తనను ఎవరూ కనిపెట్టడం లేదన్న విషయం కూడా అర్థం చేసుకుంది. ఆమె దగ్గరున్న ఆయుధం పోలీసులు, మీడియా సాధారణంగా మొదటి ప్రపంచ యుద్ధ కాలం నాటిదని చులకన చేసి చెప్పే త్రీనాట్‌త్రీ రైఫిల్. ఎప్పుడో పోలీసుల నుండి గుంజుకున్న పాత కాలం నాటి బోల్ట్ యాక్షన్ రైఫిల్ అది. సరిగ్గా 34 తూటాలున్నాయి. ఆ రైఫిల్‌తోనే ఆమె ఎలాంటి తడబాటుకు,


ప్రజాయుద్ధ నాయిక రణిత



ఒకటి. ఈ యూనిట్ ప్రజల సహకారంతో, ప్రజల మధ్యలోనే వుంటూ పార్టీ వెలువరించే పత్రికల్ని, కరపత్రాల్ని, పోస్టర్లను, పుస్తకాలను అచ్చువేసి ప్రజల్లోకి, విప్లవ కార్యకర్తలలోకి తీసుకెళ్లే పని చేస్తుంది. ఈ యూనిట్‌ను ఎలాగైనా దెబ్బతీయాలని, తద్వారా విప్లవ సిద్ధాంత, రాజకీయాల ప్రచారాన్ని అడ్డుకోవాలని పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులు ఎన్నో కుట్రలకు, కుహకాలకు పాల్పడుతున్నారు. అయితే ప్రజల సహకారం, అండదండలు వున్న ఇలాంటి యూనిట్స్‌ను భారీ ఎత్తున బలగాలతో దాడి చేసి దెబ్బతీయడం అంత సులువు కాదు కాబట్టి రహస్య హంతక ముఠాలతోనే దెబ్బతీయడానికి పథకం రూపొందించారు. కుమ్లిని చంపిన హంతకులే పొదంగోటి గ్రామంలో ముగ్గురు యువకులతో రహస్యంగా సంబంధం పెట్టుకొని డబ్బు ఆశతో లోబర్చుకున్నారు. ద్రోహులుగా మారిన ఆ ముగ్గురి సహకారంతో ప్రెస్ యూనిట్ మకాం వేసి వున్న చోటికి రహస్యంగా చేరుకొని దాడికి పథకం వేసుకున్నారు. ప్రెస్ యూనిట్‌లో పని చేసే ఎవరైనా ఒక మహిళా కామ్రేడ్ వాళ్ల 'వేట'కు లక్ష్యం.

ఆ రోజు పక్కనే వున్న వాగులో ఒంటరిగా స్నానానికి వెళ్లిన చైతెపై ఒక్క వుదుటున దాడి చేసి పెడ రెక్కలు విరిచి పట్టుకొని తీసుకెళ్లారు. ఆమె అరవకుండా నోటిని చేతితో మూసేశారు. కొంత దూరం తీసుకెళ్లి అత్యాచారం జరిపి చంపేశారు. కుమ్లిని హత్య చేసినట్టుగానే మెడను కోసేశారు. కొంత రక్తాన్ని పాలిథిన్ బ్యాగ్‌లోకి తీసుకొని, కొన్ని బట్టలను హత్యకు సాక్ష్యంగా తమ యజమానులకు చూపించడానికి తీసుకెళ్లారు. ఒంటిపై బట్టలు లేకుండా రక్తం మడుగులో పడి వున్న చైతె శవాన్ని కూడా సహచరులు మరుసటి రోజునే కనుక్కోగలిగారు. నిన్నటి దాకా తమతో కలిసి పని చేసిన చైతెను ఆ స్థితిలో చూసిన సహచరులు, ఆ ప్రాంత ప్రజలు కదలిపోయారు, కసితో రగిలిపోయారు. బాధాతప్త హృదయాలతో మరుసటి రోజు అంత్యక్రియలు జరిపారు. ఆమె ఆశయాల్ని కొనసాగిస్తామని, శత్రువు పాల్పడుతున్న ఈ హేయమైన చర్యలను ఓడిస్తామని ప్రతిన బూనారు.

చైతె కలార్ అనే ఆదివాసీయేతర పీడిత కులానికి చెందిన దాదాపు 30 ఏళ్ల యువతి. ఉత్తర బస్తర్ డివిజన్ (కాంకేర్ జిల్లా) ఎన్‌హూర్ గ్రామంలో నిరుపేదగా పుట్టిన ఈమెను ఇంట్లో లలిత అని పిలుచుకునే వాళ్లు. గ్రామంలో మొదట కేఏఎంఎస్ (క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘం)లో చేరి పని చేసింది. మహిళల సమస్యలపై వుద్యమిస్తూ చుట్టుపక్కల గ్రామాల మహిళల్ని సంఘంలో కూడగట్టింది. ఇంటి వద్ద వుంటున్న క్రమంలోనే పార్టీ సభ్యత్వం పొందిన చైతె క్రమంలో విప్లవ లక్ష్యానికి అంకితమై 1999లో పూర్తికాలం విప్లవకారిణిగా పార్టీలో చేరింది. ఆ తర్వాత 2002 నుండి ప్రెస్ యూనిట్‌లో సభ్యురాలిగా పని చేసింది. ఇంటి దగ్గర చదువుసంధ్యలు నేర్చుకోలేకపోయినా ఉద్యమంలో చేరిన తర్వాత పట్టుదలగా నేర్చుకొని ప్రెస్‌లో అచ్చు మిషన్‌పై పని చేయడం, కాగితాల్ని మడిచి పుస్తకాలుగా బైండింగ్ చేయడం,

అందంగా అట్టలు వేయడం, ఇంకా ఆ యూనిట్‌కు అవసరమైన టెక్నికల్ పనులెన్నో నేర్చుకుంది. కాలినడకన దూరభారాల్ని లెక్కచేయకుండా ప్రెస్‌కు అవసరమైన పేపర్లను, ఇంకును, ఇతర సామగ్రిని మోయడంలో, అచ్చువేసిన సాహిత్యాన్ని మోసుకెళ్లి వివిధ ప్రాంతాలకు చేరవేయడంలో ఎంతో శ్రమించిన ఆదర్శ కమ్యూనిస్టు ఆమె. పేదల బతుకు మారాలంటే విప్లవం తప్ప మరో మార్గం లేదన్న సత్యాన్ని గట్టిగా నమ్మి, దానికి అంకితమై పోయి నిస్వార్థంగా, ఎలాంటి వూగిసలాట లేకుండా పదేళ్ల పాటు పని చేసిన కామ్రేడ్ ఆమె.

ముందే చెప్పినట్టు కుమ్లిని, చైతెను చంపిన హంతకులు ఒకే ముఠాకు చెందిన వాళ్లు. వాళ్లు ఇదే ప్రాంతంలో పుట్టి వుద్యమం పెరుగుతున్న క్రమంలో ప్రజా శత్రువులుగా మారి ప్రభుత్వ, పోలీసు అధికారుల పంచన చేరి కిరాయి హంతకులుగా మారిన వాళ్లు. డబ్బులకు, తాగుడుకు, మాంసానికీ ఆశపడి తమ కంటిని తమ వేలితోనే పొడుచుకుంటున్నామని తెలియని మూర్ఖులు. కుత్తుల్ గ్రామం వాళ్లయిన కేస భైర, మిచ్చ, ఫర్సవేడ గ్రామానికి చెందిన దల్లు ఎలియాస్ అజయ్, గోమాంగల్ గ్రామానికి చెందిన ఫగుడు, ఇంకా వీళ్లతో చేయి కలిపిన మరి కొందరు హంతక ముఠాలుగా తిరుగుతూ ఇటువంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారు. వీళ్లతో కలిసి ఈ హత్యలలో పాల్గొన్న, సహకరించిన కొందరు ఆ తర్వాతి క్రమంలో ప్రజల చేతికి చిక్కి నేరాలను ఒప్పుకొని ఇటువంటి హత్యాకాండల వెనుక సూత్రధారులెవరో, ఈ ఘాతుకాలకు పాల్పడ్డ తీరుతెన్నులేమిటో అంతా వెళ్లగక్కారు.

పై రెండు ఘటనల్లోనూ మహిళలనే ప్రత్యేకించి టార్గెట్ చేసి వాళ్లపై మొదట సామూహిక అత్యాచారం జరిపి, తర్వాత గొంతుల్ని కోసేసి బీభత్సకరంగా హత్య చేయడం అనేది ఎవరో కొందరు వున్మాదులు చేసిన ఘాతుకం కాదు. రాజ్యం ఒక పథకం ప్రకారమే ఇలాంటి హత్యల ద్వారా ఒక భయానక వాతావరణాన్ని నెలకొల్పాలని నిర్ణయించుకుంది. సాయుధ గెరిల్లాలకు బదులు నిరాయుధులను, సాపేక్షికంగా తక్కువ రక్షణలో వుండేవాళ్లను, వ్యవసాయం, ప్రెస్ వంటి నాన్-కంబాటెంట్ విభాగాల వాళ్లను, ప్రత్యేకించి మహిళలను టార్గెట్ చేయడం వెనుక దానికి స్పష్టమైన రాజకీయ వుద్దేశాలున్నాయి. **మొదటిది,** ఇక్కడ ప్రత్యామ్నాయ అధికార సంస్థగా ప్రజల్లో స్థిరపడుతున్న విప్లవ జనతన సర్కార్ కార్యకలాపాలను, ప్రత్యేకించి విప్లవకర భూసంస్కరణల్లో భాగంగా అది చేపడుతున్న వ్యవసాయ అభివృద్ధి కార్యకలాపాలను దెబ్బతీయడం. తద్వారా ప్రజలను, విప్లవ జనతన సర్కార్ కార్యకర్తలను భయోత్పాతానికి గురి చేసి వాళ్లు తమ చెమటనెత్తుర్లతో, సృజనశీలతతో ముందుకు తెస్తున్న ప్రజా అభివృద్ధి నమూనాను రూపు మాపడం. **రెండోది,** ప్రజా వుద్యమానికి గొంతుగా, విప్లవ ప్రచార వేదికగా పని చేసే ప్రెస్ లాంటి యూనిట్లను దెబ్బతీసి విప్లవ రాజకీయాల్ని ప్రజల్లోకి చొచ్చుకుపోనియ్యకుండా ఆపడం. అలా ప్రజలు చైతన్యవంతులయ్యే క్రమాన్ని అడ్డుకోవడం. **మూడోది,** దండకారణ్య వుద్యమంలో ఒక



ముఖ్య శక్తిగా వున్న మహిళా భాగస్వామ్యాన్ని దెబ్బతీయడం. అత్యాచారాలకు పాల్పడడం ద్వారా, అమానవీయ పద్ధతుల్లో హత్యలు చేయడం ద్వారా మహిళలను అభద్రతా భావానికి లోను చేసి వాళ్లను చొరవగా, సాహసంగా, క్రియాశీలంగా పని చేయనివ్వకుండా నిరోధించడం. మహిళలలోనే కాకుండా పురుషుల్లో అభద్రతా భావాన్ని సృష్టించడం కూడా రాజ్యం లక్ష్యంలో భాగమే. ఉద్యమంలో భాగమైన మహిళలందరి కుటుంబాలకు చెందిన పురుషులు కూడా వుద్యమంలో ఏదో రూపంలో భాగస్వాములే కాబట్టి వాళ్లు తమ సంబంధీకులైన మహిళా కార్యకర్తల యోగక్షేమాల పట్ల నిరంతరం ఆందోళన పడేలా చేయడం.

ఈ కుట్రను ఇక్కడి ప్రజలు, వుద్యమకారులు, ప్రత్యేకించి వుద్యమ మహిళలు సరిగానే అర్థం చేసుకొని దాన్ని ఓడించడానికి తమను తాము శారీరకంగా, మానసికంగా, రాజకీయంగా, సైనికంగా మల్చుకుంటున్నారు. దండకారణ్య వుద్యమంలో మహిళల భాగస్వామ్యం మిగతా వుద్యమ ప్రాంతాలతో పోలిస్తే ఎక్కువ వుండడం కూడా పాలక వర్గాలు కలవరపడే అంశాల్లో ఒకటి. పార్టీ కమిటీలలో, గ్రామ స్థాయిలో పని చేసే కార్యకర్తలలో కూడా మహిళల సంఖ్య గణనీయంగా వున్నది. కొన్ని చోట్ల కమిటీలలో మహిళలే మెజారిటీగా లేదా మొత్తంగా వున్నారంటే ఇక్కడి మహిళలు విప్లవోద్యమంలో ఎంతటి కీలక పాత్ర పోషిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అందుకే ఇక్కడి విప్లవ మహిళా వుద్యమం, మొత్తంగా విప్లవోద్యమం దీన్నొక ఛాలెంజ్‌గానే తీసుకొని ప్రజల క్రియాశీల భాగస్వామ్యంతో రహస్య హంతక ముఠాల దాడులను ఎదుర్కొంటున్నది. దండకారణ్య మహిళా వుద్యమకారులు హంతక ముఠాల దాడులకు భయపడో లేదా పిరికితనంతోనో వెనకడుగు వెయ్యకుండా కుమ్లి, చైతెల అమరత్వంతో ప్రేరణ పొందుతూ కిరాయి హంతక ముఠాలనే కాకుండా ప్రభుత్వ సాయుధ బలగాలను, కమెండోలను కూడా సాహసంగా ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో కొందరు మహిళలు వీరత్వాన్ని ప్రదర్శిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

మే 2011లో ఫర్సగాం అనే గ్రామం సమీపంలో పొంచి వున్న ఒక హంతక ముఠా ప్రజా విముక్తి గెరిల్లాలకు చెందిన ఒక చిన్న టీముపై దాడి చేయడానికి ప్రయత్నించింది. అదే సమయంలో బహిర్భూమి కోసం ఒంటరిగా ఆగిన ఒక మహిళా గెరిల్లా ఒక హంతక దళ సభ్యుడిని గమనించిన వెంటనే తన దగ్గరున్న ఆయుధాన్ని తీసి తూటా పేల్చింది. కాని అది గురి తప్పడంతో వాడు బతికిపోయాడు. అయితే ఆ దెబ్బతో వాడూ, వాని ముఠా అందరూ కాలికి బుద్ధి చెప్పారు. ఇలాంటిదే ఒక సంఘటన డిసెంబర్ 2010లో పశ్చిమ బస్తర్ డివిజన్ నేషనల్ పార్క్ ఏరియాలో కూడా జరిగింది.

2011 ఆగస్ట్ 20న రణిత అనే ఒక మహిళా గెరిల్లా ప్రభుత్వ సాయుధ బలగాల చక్రబంధంలో చిక్కుకొని సాగించిన సాహసోపేతమైన పోరాటం, ప్రదర్శించిన మొక్కవోని ధైర్యం ప్రజాయుద్ధ